Reg. No. M. 3152.

# జమీన్ రైతు

# "ZAMIN RYOT"

**A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots**

ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4 సంచిక 25 | నెల్లూరు - 30-8-35 - శుక్రవారము | సం॥ చందా 4-0-0.

## వ్యాఖ్యలు, విమర్శలు.

ఇప్పటికైనా మేలుకొంటారా!

"హిందూ ముసల్మాను వైషమ్యములు తీవ్రముగా లేకుంటే, ఇండియా ఆక్టులోని సంరక్షణలు చాలవరకు సమసిపోతవి" ఈ వైషమ్యములే దేశానికి అనర్ధదాయకము లైనవి అన్నారు అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ రహీంగారు భారతీయులంతా ఏకగ్రీవముగా ఒకే కాంగ్రేస్ పతాకం క్రిందికి వస్తే ఒక సంరక్షణలు పోవడమే కాదు గదా, సంపూర్ణ స్వరాజ్యమే ఎన్నడో రాకపోయిందా! ఇకనీ సంస్కరణాలన్నీ వుపసంహరించుకొని, ఖడ్గపాలనం స్పష్టంగా ప్రదర్శించి నట్లయితే అప్పుడైన, ముసల్మానులు స్వార్ధాలు వదలి హిందూ సోదరులతో కలుస్తారేమో.

* * *

బహిరంగ రహస్యము!!

మసోలినీకి ఎక్కడి నుండీ వచ్చిందో ఈకోతిపట్టు. కాలక్రమంగాగాని రహస్యాలు బయలుపడవు. సూయజ్ కాలువను బ్రిటిషువారు మూసివేస్తే చూడు నాదెబ్బ అంటున్నాడు ఇటాలియను యుద్ధ దేవత. ప్రపంచంలో పెద్దలంతా లోకాన్ని రహస్యంగా 1907 లో వంచకం చేసుకున్నారనిన్నీ, అంతర్జాతీయ సమాధానపత్రంలో యుద్ధకాలంలో సూయజు కాలువను తటస్థముగా నుంచేలాగున అభిప్రాయ పడ్డట్టున్ను తేలుచూవుంది. 1907 వంచకం 1912 ధృవపరుస్తూ అబిసీనియాను భుజించే హక్కును ఇటలీకి నాడే సమర్పించుకొన్నారట. ఐరోపా మహాసంగ్రామంవల్ల, కమాలు పాచ్చాకత్తి పటుత్వంవల్ల, జర్మనీ, రష్యాలు తమ స్వత్వాలు కోల్పోయినా, ఇతర రాజ్యాలకు తమ తమ భాగాలు దక్కుతునే ఉన్నవి. ఇటలీ తన హక్కును చలాయించడానికి కంకణము కట్టుకుంటే ఇతరులు ఏలాగా ఆక్షేపిస్తారో! ఇదే కాబోలు మసోలినీగారి బడాయీలకంతటికీ మూలసూత్రం!!

* * *

మద్రాసు పరిస్థితులువేరు

మద్రాసును వదలిపెట్టితే, దేశంలో అన్ని రాష్ట్రాలనుంచి, కాంగ్రెసు వారు ఎన్నికలలో పాల్గొని, అన్ని సభ్యత్వాలను ఆక్రమించుకొన వలయునని అభిప్రాయపడుచూ, అధికార పదవులను నిరసించుచూ, వున్నట్లు తేలుతూవుంది. మద్రాసులో, మరి ఆంధ్రదేశంలో అధికార స్వీకరణవాదులు తక్కువగానే కనుపిస్తూవున్నారు. మద్రాసునగరం, దక్షిణంలో అధికారస్వీకరణమే మేలంటారు. ఇందుకు స్థానికపరిస్థితులే కారణంగాని, కాంగ్రెసు మహాసభవారి దేశీయాభ్యుదయ సూత్రాలుకావు. దొరతనంవారికి శాసట యనే నామమున దేశానికి మరపురాని అనలాన్ని తెచ్చిపెట్టి, చుట్టి కాల్చే క్రిములను విధ్వంసం చెయ్యనిదీ, శాంతముగా ఒకమార్గమును పట్టుట సాధ్యంకాదు. అ॥భా॥కాం॥సం॥వారు యీ తరుణంలో మద్రాసు నగరమునందు సమావేశంగా నుండడం శుభచిహ్నమే. స్థానిక పరిస్థితులు కాంగ్రెసు అధికారులకు కరతలామలకములు కాగలవు అఖిల ప్రాంత్యములందును కాంగ్రెసు మహాసభవారు ఉద్యోగ నిరసనమును బలపరుస్తూ, మద్రాసు రాజధానికి మాత్రము ప్రాంత్యస్వాతంత్ర్యం ప్రసాదించినట్లయితే చిక్కులు చాలవరకూ వదలగలవు అప్పుడే కాంగ్రెసువారు అధికార నిర్వహణం కడు మెలకువతో చేయగలరు!

* * *

వావీలేదు, వరుసాలేదూ!

గ్రామ పునర్నిర్మాణము కొరకు వంగరాష్ట్రమునకు ప్రసాదింపబడిన 16 లక్షల రూపాయీలు ఆప్రాంత్యాధికారులచేతులలో పడరానిపాట్లు పడుతూ వున్నవి. మన రాజధాని వలెగాక సదరు ద్రవ్యవినియోగానికి కౌన్సిలువారి అభిప్రాయాన్ని దొరతనము వారాసించుట శుభసూచకమని పొరవడితిరి. శాసన సభాభిప్రాయము గైకొనకముందే యీ సొమ్మంతా వివిధ ప్రాంతాలకు పంచిపెట్టబడి పనులుకూడా జరుగుతూవున్నది కౌన్సిలులో చర్చలు జరిగేతరుణంలో పైగా, గ్రామ నిర్మాణమునకుగా ప్రత్యేకింపబడిన సొమ్మును మిద్నపూరులో [illegible]జకీయ ప్రచారానికిగా వినియోగపరచడం. ఈతమాషాలంతా చూస్తే, వంగ దొరతనం వారికి ప్రజల అభిప్రాయాల మీద ఎంత గౌరవం ఉందో, ఇండియా దొరతనం మీద కూడా అంతే. నిరసన భావం అంకురిస్తే, దానికి వావివరుసలు కూడానా!

* * *

నిజం నిలకడమీద తెలుస్తుంది

సేలం క్యాథలిక్కులు క్రైస్తవ మతమున కన్యలను చేర్చు విషయము లోకప్రసిద్ధమయినది. మద్రాసు కౌన్సిల్లో చర్చింపబడి, తుదకీవిషయమును ప్రచురించిన పత్రికకు ఈలాటిపనులు యోచన లేకుండా చేయరాదని మందలించారు. క్యాథలిక్కులయిన పన్నీరు శెల్వంగారు మాత్రము క్యాథలిక్కుల ఆదర్శాలకు ఆచారాలకు చాలా తేడా వుంది అని. హోంమెంబరుగారు గ్రహించినట్లయితే స్వారస్యంగానే వుంటుంది. లాభంచూపకుంటే ఎంతమంది హైందవులు క్రైస్తవులు కాబోయినారో, వర్ణాలవారీగానూ, నాగరకతనుబట్టి గమనిస్తే బాగుంటుంది. మత రహస్యాలన్నింటిని మధించి, మంధించి, హైందవ తత్వాన్ని పీల్చి రసహీనమైందని ఎరిగి కాబోలు, నిమ్న జాతులు, నిరక్షరులు, క్రైస్తవమతం స్వీకరించడం. జవాబు చెప్పినా సబబుగా వుండాలి.

* * *

ఎవ్వరిది?

ఇండియా దొరతనాన్ని నడిపే అధికార వర్గంవారు (బ్యూరాక్రసీ) జాతీయోద్యమాన్ని గడ్డకట్టకుండా చేయడానికి, భేదభావాలు కల్పిస్తారని ప్రతీతి. హిందూ ముసల్మాను వైమనస్యాలకొరకు ముసల్మాను విజృంభణము, దక్షిణాత్య హిందువులను చీలదీయడానికి అబ్రాహ్మణోద్యమము, ఇలాటివి సేవ దీస్తున్నారని అంటారు.

[illegible]లను గమనించండి వారే [illegible] బడుతూవుంది. అస్పృశ్యతా నివారణోద్యమంరావడంతో సనాతనోద్యమము, రైతు వుద్యమంతోపాటు ధనికులు దొరతనాన్ని ఆశ్రయించడం, సంస్థానాధీశులు జాతీయతకు విముఖులు కావడం ప్రారంభమయింది. కూలీల ఉద్యమంతోటి, పెట్టుబడిదార్ల ఉద్యమం ఈలాంటి ఉద్యమాలు వేనకువేలు బయలుదేరడం సామాన్యమయింది.

యిట్టి ఉద్యమాలు బయలుదేరడం దేశంలో నూతన చైతన్య సూచనలు అంటారు మన పెద్దలు. చైతన్యము నూతనమైనా, ప్రాచీనమైనా, శాశ్వతముగా కాపురంచేయడం సంకల్పించిన అధికార వర్గంవారికి యీలాటి ఉద్యమాలు తమ ప్రాపు లేకుండానే, తల యెత్తడంలాభకరమే. దేశదృష్టి కేంద్రీకరింపకుండడం, వారి కర్తవ్యము అయితే, నాయకులు తమ ధర్మము అని, వాదిస్తారు.

---

ఇంగ్లీషుమాటకు పైసా జరిమానా.

---

అలహాబాదులో ఒక హిందూస్థానీ సాహిత్య సంఘమువారు తమ సభ్యులలో యెవరైనా సంఘసభలో హిందూస్తానీలో ఇంగ్లీషుకలిపి మాట్లాడితే ఇంగ్లీషుమాట 2కి పైసాచొప్పున జరిమానా నివ్వవలసి ఉంటుందని తీర్మానించిరి. యీతీర్మానము ఇంగ్లీషుచదువున్న! తెలుగువారి యిండ్లలో ప్రవేశపెడితే ఎంతసొమ్మయినా వసూలౌతుంది.

# కనుపూరు సర్కిల్ జిల్లాబోర్డు ఎలెక్షన్.

విశ్వనాథరావుగారికే మొగ్గు.

(లోకల్ బాడీ విలేఖరి.)

నేను ఈ సర్కిల్ అన్నిగ్రామాలు సంచారము చేసి రైతుల గుట్టూ మట్టు రహస్యం విచారించి కనుక్కొన్నాను. ప్రజాభిప్రాయం ఈ క్రిందివిధంగా వుంది.

## కనుపూరం పోలింగు.

కనుపూరువారు చెప్పేది:—

"రంగయ్య మా గ్రామ కాపురస్తుడు, మునసబు, ఇదివరకు పెంబయ ఋచి మరిగినవాడు. మాకెన్నో యిబ్బందులుంటాయి కాబట్టి రంగన్నకే యిస్తాము".

కొమ్మలపూడివారో?

"ఈమాత్రైనా చదువుకున్నవాడు, జ్ఞానం కల్లవాడుగావుండే అభ్యర్థికే యివ్వాలను కొన్నాం"

చెముడుమూడివారు:—

"కమ్మవారు మాత్రం రంగయ్యకిస్తాం అంత మాత్రంతో వదిలెయ్యండి"

ముద్దుమూడి:—

"దగ్గర బంధువులం. అసమర్థుడైనా రంగయ్యకివ్వకుంటే కులబంధువుల్లో చిన్నపేరు"

కురిచర్లపాడు:—

"పెండ్లికొచ్చి ముందుగా రంగయ్య. అడిగాడు మాజమీందార్లు, ఏజెంటు, పెద్దమనుష్యులు, చదువుకున్న వారికివ్వమంటారు. వాలుగైనా రంగయ్య కిస్తామని మా పాపానాయుడు, బలరామయ్య అంటారు. ఆలోచిస్తున్నాం తోచక"

అక్కంపేట:—

"మాకేమీ రంగయ్య మొగమాటంలేదు. విద్యాధికులకిస్తే పదిమందిలో మంచిపేరు. జస్టీసుకు యివ్వాలసిన గతి మాకేమీలేదు"

## మనుబోలు పోలింగు.

మనుబోలువారు:—

"అప్పయ్య గేటుకద్ద కంట్రాక్టు లక్ష్యమైన వాడే మాకేం ముస్సాఫరీరా బాబో అను కున్నాం. రాకేవచ్చింది. అత్తఆస్తి అల్లుడు దానం చేసినట్లు వెంకటసుబ్బారెడ్డిగారివరు మాఓట్లు కుదవపెట్టడానికి మాంకేమేంతాగుతున్నాం కంట్రాక్టుల కొంకే మోగ్యత లేకున్నా యుక్తాయుక్తాలు తెలిసి ఓట్లిచ్చేయోగ్యతయినా మాకుంది. తెలిసికొం న్యాయానికి నమస్కరిస్తాం. ఓట్లు విద్యాధికులకే. వెంకటసుబ్బారెడ్డిగారిని మేము ప్రార్థించేది "బలవంతుడ నాకేమని పలువురతో నిగ్రహించి పలుకుట మేలా" అని. వింటాడా మాలోకంగాని. వినకపోతాడా కానొక్కడే పోని."

చెర్లోపల్లె:—

"రాజాగారి ఓట్లసంగతి మినహాయిస్తే మేమెప్పుడు తప్పదారినపోతే. వెంకటసుబ్బారెడ్డిగారి అయూల్యపు మాటమీద జస్టీసువారికి ఓట్లివ్వాలసిన అయోగ్యపు దినాలు మాకింకా రాలే. మేము విశ్వనాథరావుగారికే"

కుడితిపల్లె:—

"మావూరు యిజారాదారు పల్లారెడ్డి వంశాంకరము. వారిమాట మాకు వేదవాక్యము. కావున నే మొన్న అసెంబ్లీ ఎన్నికలలో కూడా రెడ్డిగారి మాట జవదాటకూలకే వారు చెప్పిన రామయ్య నాయుడికి ఆయుదింటు ఒక పాలు యిచ్చి రెడ్డిగారికి గౌరవం తెచ్చాము. అలాగే ఈ మాటుకూడ పేరునిలబెడతాము"

బండేపల్లె:—

"మాకు చదువు తక్కువైనా యోగ్యతుందని వెంకటకృష్ణారెడ్డిగారికి యిక్కడ కొలువాలని సంరక్షక యిక్కతలమకోలేదు. మా గ్రామ పెద్ద ఎట్లాచెపితే అట్లావింటాము. చినిగిపోయిన జస్టీసు కెండాకెందుకు మేం నమస్కరిస్తాం!"

మడమనూరు:—

"మాది రాజబాట. ఒక పేదారి. వెంకటకృష్ణారెడ్డిగారి బంధుత్వముంటే భోజన ప్రతిభోజనాలకే. అల్లుడావమ్మని పలకనివారిని పలుకరించుకొన్నా వంగతోటకాడ బావా అనేదిచెల్లదు వెంకట కృష్ణారెడ్డిగారి అల్లుండ్ల రెండు ఓట్లే ముందు విశ్వనాథరావుగారికి పడేది! రంగయ్యకు యిక్కడ ముడియాదు"

వెంకనపాలెం:—

"తన వూర్లోనే చెల్లుబడికాని చిన వెంకటసుబ్బారెడ్డిగారి మాట మాకేంవిలువ. ఎవరెన్ని చెప్పినా విశ్వనాథరావుగారికే మాఓట్లు.

## భుజ భుజ నెల్లూరు పోలింగు.

భుజ భుజ నెల్లూరు:—

"శ్రోత్రియందారు నైనా వేవు ఎంత జస్టీసు కులమువాడనైనా యుక్తాయుక్తాలు ఆలోచిస్తా చేయువ్వాను"

కనుపర్తిపాడు:—

"పార్టీచీల్చాలని చిన వెంకటసుబ్బారెడ్డిగారం తటి అపూర్వపలుకు బడిగల మహామహుడు 27 తేది యిక్కడకు వచ్చినా లాభంలేనిమాట. 198 ఓట్లు విశ్వనాథరావుగారికే. వెంకట్రామిరెడ్డిగారు తమకువాగ్దానం చేశాడని కల్లబొల్లిప్రచారాలెన్ని చేసినా రంగయ్యగారి కాసు యీబజారులో చెల్లదు"

కొండాయపాలెం:—

"రు 1600 ల కిల్లులు వాండ్లచేతులలో వుండయే నన్నేమి చేయునంటాంటాడు పుల్లారెడ్డిగారు. పోనీపాపం. తక్కిన వారమంతా రావుగారికే గా చేసే"

వేదాయపాలెం:—

"పాటిరెడ్డిగారు చెప్పారు. రావుగారికే యిస్తామను కొన్నాము"

కల్లూరుపల్లె:—

"రామిరెడ్డిగారి తాత శ్రోత్రియందారు గూడ చదువుకొన్నవారికే ఈమంటారు. మాఆలోచనా అంతే"

---

కనుపూరు సర్కిలు ఓటరులకు

ఎలెక్షన్

## 30-8-35 తేదీ శుక్రవారము

ఓటరులారా!

తామెల్లరు 30 తేది నాడు ఆయా పోలింగు స్టేషనులకు వెళ్లి తమ ఓటును

ముంగమూరు విశ్వనాథరావుగారికే

ఇవ్వండి

---

## విశ్వనాథరావుగారికే ఓటివ్వవలెను.

గేయము

రావుకే ఓటివ్వవలెనన్నా - నీకష్టసుఖములు - రావుబాగా చెప్పగలడన్నా రావుకును, రంగయ్యగారికి రామ రామ యిదేమిసామ్యము? రంగుదెలియక ఓట్లనిచ్చి రవ్వబడుకుము ప్రజలచేతను ॥రావు॥

ఓటు విలువదెలుసు కొనరన్నా - మొగమాటములకే - ఓటునిచ్చుట సిగ్గుచేటన్నా - ఓటుతోనే ముందు స్వేచ్ఛా - కోటబట్టగవలసియున్నది - నేటికైనను నిదుర మేల్కొని - దాటి స్వార్థము పౌరుషముతో ॥రావు॥

ముందుకాలము రైతుదేనన్నా - నిదురించకనుసి - వందుపాల్గొన సిద్ధపడుమన్నా - ముందు కాలములోన నీవా - నందపడగల రేఖలున్నవి - కందువదెతెల తెల్లవారకముందు స్థానము నాక్రమించను ॥రావు॥

పాలనము నీచేతిలోదన్నా - నీవెన్నుకొన్న - ప్రతినిధియె పెత్తనదారన్నా - పాలనంబున కెవడు యోగ్యుడో ప్రథమమున యోచించకుండిన - పాలనము చెడిపోగ యిప్పటి పాలనమెమేలంద్రుగావున ॥రావు॥

దారిడొంకలు లేని యూళ్లన్నా - మన పల్లెకొంపలు - దమ్మిడికి పనికిరావన్నా - దారి డొంకలు లేక ధాన్యపు - ధరలుతగ్గియు పంటపాడై - తేరికొనుటకు శక్తిలేని - నా-దారి రైతుకుదారిజూపే ॥రావు॥

శిస్తుభారము హెచ్చెగదరన్నా - పంటెల్ల ఊడ్చిన - శిస్తుదస్తుకులోటుగదరన్నా - శిస్తుభారముహెచ్చె రైతుల - చిక్కులెల్లా మిన్నుముట్టెను - కష్టి హెచ్చెను ద్రవ్యమునకీ - కష్టముల దీర్చేటి యోధుడు ॥రావు॥

---

కంటేపల్లి:—

"మాజాగ్ధికిలోడు మాశ్రోత్రియందారు రామారావుగారు గూడ విశ్వనాథరావుగారి పేరే చెప్పారు. మాకెంతో సంతోషం"

కందలపాడు:—

"అంతరూ చదువుకున్నవారి పక్కే మొగ్గుతుంటే మాకు మాత్రం తెలివితేదా"

కసుమూరు:—

"మాలో కొందరికి రంగయ్య బంధువైనా, ప్రపంచమంతా నేల్కొన్నే యీదినాల్లో మేం మాత్రం నిద్రపోతామా. కులబంధుత్వానికి 10 ఓట్లు రంగయ్యకిచ్చి తక్కినవన్నీ విశ్వనాథరావుగారికే. అదిగాక మాతల్లాడిగారి మాటమాకు అనుల్లంఘనీయం"

కాకుటూరు:—

"మాకు ఫారెస్టు ట్రబుల్ హెచ్చు గత పర్యాయము రు 100 లు బందె వదిలించాడులోకాన్ని ఉద్ధరిస్తానన్న వెంగన్న కాబట్టి రంగయ్యకు వాను కార్యం కండ్లనీల్లు తుడస్తామనుకొన్నాం"

దొంతాలి:—

"చెరి సగంచేస్తాం క్షమించాలి"

పడారుపల్లె:—

"మేమూ న్యాయం ప్రక్కనే మొగ్గాలను కొన్నాం"

మన్నారుపాడు:—

"మమ్ముల కట్టె కంపకాడ నిర్బంధిస్తామని రంగయ్యపార్టీ బెదురు పెడుతున్నారు. అయినా రావుగారికే యిచ్చిధర్మబలం చూపాలనుకొన్నాం మాశ్రోత్రియందారుగారి మాటప్రకారం"

ఓగూరుపాడు:—

"ఓట్ల ధర్మాన్ని గూర్చి రామిరెడ్డిగారు బోధించారు ఒక్కఓటుగూడ తప్పకుండా రావుగారికేయిస్తాం"

అంబాపురం:—

"అన్ని ఓట్లు విశ్వనాథరావుగారికే యివ్వ నిర్ణయించుకొన్నాం"

ఆముంచర్ల:—

"మమ్ముల అడుగనే పనిలేదు. విశ్వనాథరావుగారికంటె రంగయ్య ఎక్కువకాదు. యీకాలంలో గూడ జస్టీసువారు మాకండ్లు మూస్తారా? మాకు కళ్ళెట్టు వచ్చిలేదు".

## భగవద్గీత-బైబిలు-కొరాను.

(విన్నకోట వెంకటరత్నశర్మ)

### (1) గురుశిష్య ప్రశంస.

అర్జునకు తగిన గురువు లభించెను. కృష్ణునకు తగిన శిష్యుడు లభించెను. అవధూత గీతలో శ్లో॥ బాలస్యవా, నిఖిల భోగరతస్యవాపి। మూర్ఖస్య సేవకజనస్య గృహస్థితస్య। యేతద్గురో: కిమపినైవ విచింతనీయం। రత్నం పరిత్య జతి కోప్య శుచౌప్రతిష్ఠ॥ తా॥ లోకంబున నెవ్వ డమేధ్యంబున నుంకునట్టి మేలయిన పదార్థము గ్రహింపక వదలుచున్నాడో, అట్లే, గురువు వేదాంతశాస్త్ర సంపత్తి గలవాడయ్యు, నతడు బాల్యము సమస్త భోగాసక్తి మూర్ఖత్వము, సేవకత్వము, గృహాసక్తి గలిగియుండనేని యతనినొద్ద నుపదేశము చేసికొనరాదు. గురువును శిష్యుని పరీక్షింపనలెను. శ్లో॥ గురుభక్తి విశుద్ధాంతః కరణాయ మహాత్మనే, సమ్యక్ పరీక్ష్యదాతవ్యం మాసం షణ్మాస వత్సరమ్। తా॥ గురుభక్తి పరిశుద్ధహృదయము, గొప్పబుద్ధియు, వివేక విమర్శన జ్ఞానముకలవారైనను, చక్కగా సంవత్సరముగాని, ఆరు మాసములుగాని, ఆఖరు ఒకనెలగాని పరీక్షించి ఉపదేశము చేయవలయును. కావుననే సంపూర్ణ జ్ఞానియు, స్వార్థత్యాగియునైన కృష్ణుడు గురువయ్యెను. అనేక సంవత్సరముల పరిచయముపై, అర్జునున కాతడు బోధించెను.

బైబిలు గురువునుగూర్చి యిట్లు చెప్పుచున్నది:—"నీ వుచితముగా సంపాదించితివి- ఉచితముగా పంచిపెట్టుము"—"గ్రుడ్డివానికి గ్రుడ్డివాడే దారిచూపినచో ఇద్దరును గోతఁబడుదురు"—"మీ వెంట బంగారముగాని, వెండిగాని, యుంచుకొనవద్దు". అనగా గురువు ధనమునకు దూరముగా నుండవలయుననియు, జ్ఞానవంతుడై యుండవలయుననియు పై దాని సారాంశము.

ఇంక కొరానులోచూడుడు. 22 భాగము- 35 అధ్యాయము- 3 విషయము- 18 చరణము "ఒక బరువును మోయుచున్నవాడు మఱియొకబరువును మోయలేడుగద, తానింకొకరి సాయమువేడి తనబరువు తగ్గించుకొనక, ఇతరులబరువు మోయుటకు సాహసించుట న్యాయమా?" ఇందువలన ఏ బరువునులేని స్వేచ్ఛామయుడగు స్వతంత్ర జ్ఞానియే గురుపదమునకు తగునని సూచింపబడినది.

22 భాగము- 36 అధ్యాయము-
21 విషయము- 2 చరణము

"ధనముగాని, పాదపూజలుగాని, కీర్తిగాని, ఏమియు ప్రత్యుపకారము కోరని వానిదగ్గర నుపదేశమందుము. వారే మంచిమార్గమును నీకు చూపగలరు." ఇందువలన ఆశాబంధము లేనివాడే గురువనియు, అట్టివారిదగ్గఱచేరు శిష్యుడే బాగుపడుననియు సూచితము. అర్జునుని వలన కృష్ణునకు కావలసిన దేదియు లేదని స్పష్టము.

## పర్లాకిమిడి వార్తలు

(స్వకీయ విలేఖరి.)

### మునిసిపాలిటీకి కమీషనరు నియామకం

పర్లాకిమిడి మ్యునిసిపాలిటీకి ఒక కమిషనరును నియమించినట్లు ఆర్డర్లు వచ్చినాయట. అందుపైని శర్మగారు "నేను ఇదివరకు శర్మలలాగు కాకుండా మునిసిపాలిటీకోసం ఎంతో శ్రమపడు తున్నాను. దానికిమెచ్చి రావుసాహెబు బిరుదుకూడా యిచ్చేరు. ఇలా మంచిపనిచేస్తున్నా మునిసిపాలిటీకూడా కమిషనరును వెయ్యడం ఏమి న్యాయం, మునిసిపాలిటీ డబ్బు వృథాఖర్చుతప్ప" అని అన్నారట.

కొన్ని లు ఎలా తన చేతులో మెలుగుతూ యుండో ఆలాగే తనచెప్పు చేతలలో మెలగే కమిషనరును వేయించమని ప్రధానామాత్యుని వద్ద ప్రయత్నము చేస్తారు పర్లాకిమిడి రాజావారని వార్తలు బయలుదేరుచున్నది.

### ఇల్లపన్నులు హెచ్చింపు

మునిసిపాలిటీలో ఇళ్లపన్నుల పునర్విమర్శ చేస్తున్నారు. ఈ సందర్భములలో శర్మగారు రాజవీథికి ఒక మోస్తరుగాను స్థలములవిలువ నిర్ణయించినారని, అందుమీద, "మాకును దొడ్డిపన్ను యీ విధముగా ప్రజలమీద పన్నులు హెచ్చించి రాజావారిమీద పన్ను తీసివేయడానికి వీలులేదు. అందరిని సమానముగా చూడాలని" ఒక కొన్సిలరుగారు శర్మగారికి నోటీసు యిచ్చారని వార్తలు తెలుస్తాయి.

### త్రిలింగపత్రిక ధరావతు

ఆక్షేపణీయమగు వ్యాసమును ప్రచురించినందుకై త్రిలింగపత్రిక వద్దనుండి రు 1500 లు ధరావతు ప్రభుత్వమువారు కోరియుండిరి. పత్రికాసంపాదకులగు వావిళ్ల వెంకటేశ్వర శాస్త్రిగారు విన్నపముపై ధరావతు రద్దుచేయబడెనని తెలియుచున్నది.

* * *

### గాంధిగారి ఆహారము

గాంధిగారు ఫలములను తినుటమాని కేవలము ఆకుకూరలతోనే ఆహారము తినుచున్నటుల తెలియుచున్నది. ఒక్కొక్కప్పుడు మేకపాలను గూడ మానుచుండిరి. మామూలుగా గ్రామస్థులు ఉపయోగించు ఆకుకూరలలో ఎంత బలముండునది పరీక్షించుచున్నారు.

* * *

### 11 ఏండ్ల బాలిక ఆత్మహత్య.

నిపాడ్ తాలూకాయందలి లకగోన్ గ్రామములో హాక్‌షీయను 11 యేండ్ల బాలికను 50 సంవత్సరములు దాటిన ముసలివానికిచ్చి వివాహముచేయ తండ్రి యేర్పాటులుచేయగా, బాలిక ఆటంకముచెప్పిన నిష్ప్రయోజనమని బాలిక ఒక రాత్రి బావిలోదూకి ప్రాణములు విడచెను.

* * *

### బంగారు ఎగుమతి.

యూరోపు అమెరికా ఖండములకు 24 తేదిరు 2,25,54,382 లు విలువగల బంగారు కడ్డీలు యెగుమతి చేయబడినవి.


## ది స్టార్ ఆఫ్ ఇండియా

ఇండస్ట్రియల్ అండ్ జనరల్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

8, తంబుదాసువీధి, మదరాసు

అభివృద్ధి

| | |
|---|---|
| చేరినవ్యాపారము | రు. 27,00,000 |
| పూర్తిచేసిన వ్యాపారము ... | ,, 20,00,000 |
| దాదాపు ఆస్తులు ... | ,, 2,00,000 |
| గవర్నమెంటు హామీలపెట్టుబడి | ,, 95,000 |
| చెల్లించిన క్లయములు (ఇండస్ట్రియల్) స్కీములు. | ,, 2,50,000 |

" కంపెనీ నిర్వహణ చాకచక్యమునకు కంపెనీ వారిని ప్రశంసింపక తప్పదు. ప్రస్తుతపు పాలసీదారులు రాబోవు పాలసీదారులు కంపెనీ పరిస్థితులకు గర్వించవలసిన అవకాశము కలదు "
అని ఆక్చ్యుయరీ కె. బి. మాధవగారు ప్రశంసించి యున్నారు.

ధారాళమైన కమీషను వేతనముపై పలుకుబడిగల ఏజంట్లు కావలెను.

యమ్. యస్. ఆర్. ఎ. గుప్త,
మేనేజింగు ఏజంటు.

## నెల్లూరు జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకింగు యూనియన్‌వారి ప్రకటన.

ఫిక్సుడ్ డిపాజిటు తీసుకొనెదము. సంవత్సరమునకు 100-కి రు 3 లు వడ్డీ ప్రకృతము వక సంవత్సరపు డిపాజిట్లే గైకొనెదము. ఇతరవివరములు మాయొద్ద కనుగొనవచ్చును.

కో ఆపరేటివ్ బ్యాంకి కార్యాలయము,
ట్రంకు రోడ్డు, నెల్లూరు.
28—8—35

కె. కృష్ణరావు,
కార్యదర్శి.

పండిత డి. గోపాలాచార్యులువారి

## జీవామృతము

ప్రస్తుత కాలములో అలసటచే ఆరోగ్యము చెడి, కుప్పించి, పటుత్వముతప్పి, నరముల దుర్బలత్వముచేతక్కి, శిరోభారము, పిత్తవికారముచే బాధపడుచున్నారు. ఈవ్యాధులు శరీరమునందు వాటుకొనుటకు ముందుగనే వాటినిపారద్రోలవలెను. దీనికి జీవామృతమొక్కటే శరణ్యము. అది అతి త్వరితముగ రక్తమును వృద్ధిచేసి, నరములను బలపరచి, నష్టమయిన జవసత్వమంతయు కలుగజేసి, నూతనశక్తి ఉల్లాసము కల్గించి, సంపూర్ణారోగ్యవంతులుగ చేయును.

ప్రతిషాపులో దొరకును: పెద్దసీసా రు 3—4—0.
చిన్న సీసా రు 1—12—0.

తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమము
పోస్టుబాక్సు నెం 287, మద్రాసు.

# డిలిమిటేషను కమిటీ తీర్పులు.

## ప్రభుత్వాభిప్రాయములు.

మదరాసురాష్ట్రీయ డిలిమిటేషన్ కమిటీకి, పూర్వము మంత్రిగానుండిన యస్. ముత్తయ్య మొదలియార్ గారి యధ్యక్షతక్రింద యీదిగువ చేర్చబడిన సభ్యులను ప్రభుత్వమువారు నిర్ణయించిరి.

1. ఖాన్ బహదూర్ యాహ్యాలిసాహెబుబహదూర్ 2. సర్ మోచర్ల రామచంద్రరావుపంతులు 3. సర్ ఎ. పి. పాత్రో, 4. డాక్టర్ పి. సుబ్బరాయన్, 5. డేనియల్ థామస్, 6. కే. పి. రామన్ మీనన్ 7. రావుసాహెబు యన్. శివరాజ్ 8. ముత్తా వెంకటసుబ్బారావు పలీమణి, 9. టి. జె. రూథర్ ఫర్డు, 10. జి. టి. బోగ్, 11. యన్. రంగనాథం, 12. దివాన్ బహదూర్ ఎ. రామస్వామిమొదలియార్, 13. ఎ. రంగనాథ మొదలియార్ గార్లు.

వీరుగాక ముసల్మానులకు క్రైస్తవులకు షెడ్యూల్డు తరగతులకు స్త్రీలకు ప్రత్యేకమైన సబ్ కమిటీలు నిర్ణీతమాయెను. జి. టి. బోగ్ ఐ. సి. యస్. సదరు కమిటీకి సెక్రటరి.

లెజిస్లేటివు అసెంబ్లీకిగా నిర్ణయింపబడిన 215 స్థానములలో మహమ్మదీయులకు క్రైస్తవులకు ఇతర సంస్థలకు పోగా 152 స్థానములు నిలిచెను. వానిలో 30 స్థానములు షెడ్యూల్డు తరగతులకును 6 స్థానములు స్త్రీలకు పోగా మిగత 116 స్థానములలో 14 గింటిని పట్టణములకు (Urban) నిర్ణయించగా మిగత 102 స్థానములను జిల్లాలమీద పంచిపెట్టిరి. ఒక్కొక్క రివిన్యూడివిజన్ ఒక్కొక్క కాన్‌స్టిట్యుయన్సీక్రింద యేర్పరుచుకొని 46 ఏక సభ్యస్థానములుగను, 26 షెడ్యూల్డు తరగతులతోకూడిన ద్విసభ్యస్థానములుగను కొదవ 8 షెడ్యూల్డు తరగతులు లేని ద్విసభ్యస్థానములుగను 2 త్రిసభ్యస్థానములుగను అందులో ఒక్కొక్క షెడ్యూల్డు తరగతి స్థానముతో ఏర్పాటు కావింపబడెను. ప్రభుత్వమువారు దానిని సవరించి అన్నిటిని ఏకసభ్యస్థానములుగనే నిర్ణయించవలసినట్లు తమఅభిప్రాయమును ప్రకటించిరి.

పట్టణములకు (Urban seats) మదరాసు నగరమునకు 4 ను, తదితర మునిసిపాలిటీల నన్నిటిని 10 గ్రూపులుగ జేసి ఒక్కొక్క గ్రూపుకు ఒక్కొక్క స్థానమును నిర్ణయించిరి. ప్రభుత్వము వారు దాని నొప్పుకోనక ఒక్కొక్క జిల్లాలోనుండు మునిసిపాలటీలను ఒకటిగా జేసి 10 స్థానములను 10 జిల్లాలలో ఏర్పాటుచేయుటను సూచించిరి. అనగా (1) విశాఖపట్టణము, విజయనగరము, (2) కాకినాడ, రాజమహేంద్రవరము, (3) బెజవాడ, బందరు. (4) గుంటూరు, తెనాలి, (5) శ్రీరంగం, తిరుచునాపల్లి, (6) మధుర (7) తిరునల్వేలి, పాలంకోట, తూత్తుకుడి, (8) సేలం, (9) కోయంబుత్తూరు, యీరోడ్, (10) కాలికట్టు, పాలఘాట్.

షెడ్యూల్డు తరగతులలోనుండి మొదటి ఎలక్షనులో నర్హులయిన అభ్యర్థులు ముఖ్య ఎలక్షను అయ్యేంతవరకు విత్‌డ్రా చేసుకొనుటకు వీలుండకూడదని ప్రభుత్వమువారి అభిప్రాయము. మదరాసు నగరమున షెడ్యూల్డు తరగతులకు 2 స్థానముల రిజర్వు చేసియుండగా ప్రభుత్వము 2 అనవసరమని ఒకటి పోరు అర్కాటుజిల్లాకు మార్చిరి. కమిటీవారి పంపకము జిల్లావారిగా యీ విధముగానున్నది.

| జిల్లా | స్థానములు | షె. స్థా |
|---|---|---|
| విశాఖపట్టణము ఒరిస్సాలో కలుపగా మిగిలిన గంజాము. | 9 | 1 |
| తూర్పుగోదావరి | 6 | 2 |
| పశ్చిమగోదావరి | 5 | 1 |
| కృష్ణా | 4 | 1 |
| గుంటూరు | 5 | 1 |
| నెల్లూరు | 5 | 1 |
| కావలి రివిన్యూడివిజన్ | 1 | |
| నెల్లూరు | 1 | |
| గూడూరు | 2 | 1 |
| కందుకూరు | 1 | |
| కడప | 3 | 1 |
| అనంతపూరు | 4 | 1 |
| బళ్లారి | 3 | 1 |
| కర్నూలు | 3 | 1 |
| చిత్తూరు | 5 | 1 |
| చెంగల్పట్టు | 6 | 2 |
| ఉత్తర ఆర్కాటు | 7 | 2 |
| దక్షిణ ఆర్కాటు | 7 | 1 |
| తంజావూరు | 7 | 2 |
| తిరుచునాపల్లి | 6 | 1 |
| మధుర | 6 | 1 |
| రామనాథు | 5 | 1 |
| తిరునల్వేలి | 5 | 1 |
| కోయంబుత్తూరు | 8 | 1 |
| నీలగిరి | 1 | |
| సేలం | 8 | 1 |
| దక్షిణ కన్నడం | 4 | 1 |
| మలబారు | 8 | 1 |

కార్మిక ప్రాతినిధ్యమునకు వాణిజ్యసంఘములు (Trade Unions) సంస్థలుగ నిర్ణయించవలెనని ప్రభుత్వమువారి అభిప్రాయము. రాష్ట్రములోనుండెడు రైల్వేపనివారల కందరికి ఒక స్థానము నీయవలయుననియు తక్కిన రెండు రెండు విభాగములుగ విభాగించి కర్మాగారములు కార్మికులు ఎక్కువగానుండు ప్రదేశములు అవిచ్ఛిన్నములలోనికొచ్చునట్లు చేయవలయునని వారిసూచన. యూరోపియన్లు, ఆంగ్లోఇండియన్లు, యూరోపియన్, వాణిజ్యము, ప్లాంటేషన్ గురించి కమిటీవారు చెప్పిన సూచనలను ప్రభుత్వమువారు గ్రహించిరి. హైందవ వాణిజ్య సంస్థలనుగురించి దక్షిణఇండియా ఛేంబరు అఫ్ కామర్సు, నాటుకోటి నగరత్తార్ సంఘము రెండిటిని ఒకటిగా కలిపి 2 సభ్యులను ఎన్నుకొనునట్లు, దీనికే ఆంధ్రాఛేంబరు అఫ్ కామర్సునుగూడ జంటించునట్లు అభిప్రాయపడిరి.

విశ్వవిద్యాలయము సంస్థకు ఒక స్థానము నిర్ణయించి దానికిఓటర్లు సెనెటుమెంబర్లుగా నుండవలసినదని కమిటీవారు నిర్ణయించిరి. ప్రభుత్వమందుల కంగీకరించిరి.


లార్డుహామండ్ గారి అధ్యక్షతక్రింద సెంట్రల్ డిలిమిటేషను కమిటీ అక్టోబరు మాసములో ఏర్పడును. ప్రస్తుతపు మదరాసు హైకోర్టు ఛీఫ్‌జస్టిసు ముత్తా వెంకటసుబ్బారావుగారును లాహోరు హైకోర్టు జస్టిసు డిన్ మహమ్మదుగారును సభ్యులు. మద్దరితోకలసిన యీసభకు రాష్ట్రీయ కమిటీలు సహాయపడును. ఆకమిటీవారి తీర్మానములే కడపటి తీర్మానముగ ప్రభుత్వమువారు గమనింతురు.


మదన్ థియేటర్సు, లిమిటెడ్, కలకత్తా వారి రాణి - ప్రమీల త్వరలో వచ్చుచున్నది.

తేది ఎదురుచూడుడు !! త్వరలో తప్పక ప్రదర్శింపబడును. తేది ఎదురుచూడుడు !!

ది న్యూ టాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

ముద్దులొలుకు క్రొత్త హాలులో



కలకత్తా అరోరా ఫిలిం కార్పొరేషన వారిచే తయారుచేయబడిన

తెనుగులో మాట్లాడే గొప్ప ఫిలిం

SATI-ANASUYA

సతీ అనసూయ

త్వరలో ప్రదర్శింపబడును.

నీతిదాయకమగు కథ ! కథకు తగిన తెచ్చిన నటులు!!

తుంగల చలపతిరావు

యస్. పి. లక్ష్మణస్వామి.

యం. గోపాలరావు.

యస్. కృష్ణమాచారి.

మిస్. డి. కోటిరత్నం

డి. లీలాకుమారి.

డి. వెంకుబాయి.

రంగపుష్ప చిత్ర

నేత్ర పర్వమొనర్చు చక్కని దృశ్యములు !

మొదలగు పేరుపొందిన నటకులు ఇందు పాల్గొనియున్నారు.

మృదుమధురమగు పాటలు ! కోకిల గానమును ధిక్కరించు గానము ! హాయిగొల్పుపాటలు ! అమృతబిందువులవంటి మాటలు!

టి. బాబురావు, మేనేజరు.

యస్. అహమ్మద్ ఖాన్, ప్రొప్రయిటరు.


Printer, Publisher, and Editor—N. Venkatrama Naidu – ZaminRyot Press, Gandhi Chowk, Nellore.